## యాదాద్రిలో మంచిరెడ్డి కిషన్ రెడ్డి దంపతుల ప్రత్యేక పూజలు



**దశ, రంగారెడ్డి ప్రతినిధి :** ఇబ్రహీంపట్నం మాజీ ఎమ్మెల్యే, రంగారెడ్డి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి తన సతీమణి ముకుందమ్మతో కలిసి శుక్రవారం యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకున్నారు. తమ వివాహ వార్షికోత్సవం సందర్భంగా ఈ దంపతులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న వీరికి అర్చకులు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం మంచిరెడ్డి దంపతులు స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకోగా, అర్చకులు వారికి వేదాశీర్వచనం అందించి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులతో పాటు పలువురు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని మంచిరెడ్డి దంపతులకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఈ సందర్భంగా వారు స్వామివారిని ప్రార్థించారు.

## నిజాంపేట్‌లో యాంకర్ సుమ కనకాల సందడి



**దశ, హైదరాబాద్ :** నిజాంపేట్‌లోని విజయ చాంబర్స్ లో వయ్యారీ శారీస్ తన మొదటి స్టోర్‌ను ప్రముఖ టెలివిజన్ యాంకర్ సుమ కనకాలతో కలిసి వ్యవస్థాపకుడు మనీదీప్ ఏచూరి మరియు డా. స్పందన మద్దుల ఘనంగా ప్రారంభించారు. ఈ కొత్త స్టోర్ ద్వారా నగర మహిళలకు తాజా, అందమైన, ట్రెండీ చీరల కలెక్షన్లు అందుబాటులోకి తీసుకువస్తోంది. వ్యవస్థాపకులు మనీదీప్ ఏచూరి, డా. స్పందన మద్దుల స్థాపించిన వయ్యారీ శారీస్, వారి విజయవంతమైన "వారాహి సిల్క్స్ అండ్ సిల్వర్ జ్యువెలరీ" ప్రయాణం నుంచి పుట్టుకొచ్చిన కొత్త ప్రయత్నం. ప్రీమియం విభాగంలో ప్రత్యేక గుర్తింపు సాధించిన తరువాత, మరింత విస్తృతమైన వినియోగదారులకు అందుబాటులో ఉండేలా, స్టైలిష్ మరియు నాణ్యమైన చీరలను సరసమైన ధరల్లో అందించాలనే లక్ష్యంతో ఈ వయ్యారీ బ్రాండ్‌ను ప్రారంభించారు. దక్షిణ భారతదేశంలో 25కి పైగా స్టోర్లను ప్రారంభించే లక్ష్యంతో ఈ బ్రాండ్ వేగంగా విస్తరించేందుకు సిద్ధమవుతోందని. తమ ప్రత్యేకమైన కలెక్షన్లను మరింత మంది వినియోగదారులకు చేరవేయడమే వారి లక్ష్యం అన్నారు.

## ఉత్తమ జాతి వృషభాలను అందించనున్న రాజస్థాన్ ప్రభుత్వం

❖ *తెలంగాణ గోశాల ఫెడరేషన్ అధ్యక్షుడు మహేష్ అగర్వాల్*




**దశ, హైదరాబాద్ :** గోవంశ సంరక్షణ, జాతి అభివృద్ధికి తెలంగాణ లోని గోశాలల కోసం ఉత్తమ జాతి వృషభాలను అందించేందుకు రాజస్థాన్ ప్రభుత్వం అంగీకరించిందని తెలంగాణ గోశాల ఫెడరేషన్ అధ్యక్షుడు మహేష్ అగర్వాల్ తెలిపారు. శుక్రవారం నగరంలో జరిగిన 'గ్లోబల్ రాజస్థాన్ అగ్రిటెక్ మీట్' కార్యక్రమంలో గోశాల ఫెడరేషన్, 'లవ్ ఫర్ కౌ' సంస్థల ప్రతినిధి బృందం రాజస్థాన్ పశుసంవర్ధక, డెయిరీ, గోపాలన శాఖ మంత్రి జోరారామ్ కుమావత్ ను కలిసి విజ్ఞప్తి చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా కాచిగూడ ప్రాంతానికి చెందిన లవ్ ఫర్ కౌ ట్రస్టీ రితీష్ జాగీర్దార్, మహేష్ అగర్వాల్ మాట్లాడుతూ.. పాలలో నాణ్యత పెంచడానికి, దేశీ ఆవుల జాతిని మెరుగుపరచడానికి రాజస్థాన్ శ్రేష్టమైన వృషభాలను ఉచితంగా అందించాలని మంత్రిని కోరినట్లు తెలిపారు. ఈ విషయంలో మంత్రి జోరారామ్ కుమావత్ సానుకూలంగా స్పందించారని వారు పేర్కొన్నారు. రాజస్థాన్ ప్రభుత్వ నిర్ణయం పట్ల తెలంగాణ లోని గోపాలకులు. గోశాలల నిర్వాహకులు హర్షం వ్యక్తం చేశారు. ఇది గో సంరక్షణ దిశగా పడిన ఒక గొప్ప ముందడుగు అని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో ముఖేష్ చౌహాన్, దిలీప్ పాలివాల్, జస్రాజ్ శ్రీశ్రీమాల్, తదితరులు పాల్గొన్నారు.

## మెగా హారం ఫెస్ట్ లో మెరిసిన మోడల్స్

❖ *హారం కలెక్షన్స్ ధరించి ఫ్యాషన్ వాక్ చేసిన మోడల్స్.*



**దశ, హైదరాబాద్ :** అద్భుతమైన నైపుణ్యం, విశ్వసనీయ వారసత్వం, ప్రత్యేకమైన బ్రైడల్ కలెక్షన్లకు ప్రసిద్ధి చెందిన దేవి పవిత్ర గోల్డ్ & డైమండ్స్, నగరంలో ఇప్పటివరకు ప్రదర్శించని అత్యంత భారీ, ప్రత్యేకమైన హారాల కలెక్షన్‌ను కెపిహెచ్బి, పిఎన్ఆర్ ఎంపైర్ లోని స్టోర్ లో నిర్వహిస్తున్న వేడుకలో అందుబాటులోకి తీసుకువచ్చింది. ఫెస్ట్ లో ప్రదర్శనకు ఉంచే కలెక్షన్లను మోడల్స్ ధరించి ఫ్యాషన్ వాక్ చేసి ప్రదర్శించారు. ఈ మెగా హారం ఫెస్ట్‌లో 500కు పైగా ప్రీమియం హారాలు ప్రదర్శనలో ఉంచారు. సంప్రదాయ, ఆధునిక, యాంటిక్, టెంపుల్, నక్షి, విక్టోరియన్, బ్రైడల్ డిజైన్లలో విభిన్న శైలులు వినియోగదారులకు అందుబాటులో ఉంటాయి. ఈ సందర్భంగా సంస్థ మేనేజింగ్ డైరెక్టర్స్ జగదీష్, నాగ ప్రణీత్ మాట్లాడుతూ.. వినియోగదారులకు ఒకే చోట అసాధారణమైన జ్యువెలరీ షాపింగ్ అనుభవాన్ని అందించడంతో పాటు, గోల్డ్, డైమండ్ జ్యువెలరీ విభాగంలో తాజా ట్రెండ్స్, అత్యుత్తమ నైపుణ్యాన్ని పరిచయం చేయడమే ఈ ఫెస్ట్ ప్రధాన ఉద్దేశమని తెలిపారు.

# అంతర్జాతీయ ప్రమాణాలతో తెలంగాణ పబ్లిక్ స్కూల్

- ❖ రాష్ట్రవ్యాప్తంగా ఇదే తరహాలో విస్తరణకు రాష్ట్ర ప్రభుత్వం కృషి
- ❖ ఆరుట్ల తెలంగాణ పబ్లిక్ స్కూల్ ను సందర్శించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ లు
- ❖ అధునాతన హంగుల ప్రభుత్వ బడిని చూసి హర్షం
- ❖ విప్ లను సన్మానించిన ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి





**దశ, రంగారెడ్డి ప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం పైలెట్ ప్రాజెక్టు కింద ఆరుట్లలో నిర్మించిన తెలంగాణ పబ్లిక్ స్కూల్ కేవలం ఒక బడి మాత్రమే కాదు, తెలంగాణ విద్యా వ్యవస్థలో రాబోయే విప్లవాత్మక మార్పులకు ఒక ప్రయోగశాలగా ప్రభుత్వ విప్ లు అభివర్ణించారు. ఇక్కడి ప్రతీ సౌకర్యం ఇంటర్నేషనల్ స్కూల్ కు ధీటుగా ఉండటం విద్యావ్యవస్థ పట్ల రేవంత్ రెడ్డి ప్రభుత్వానికున్న చిత్తశుద్ధికి నిదర్శనంగా పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించిన తెలంగాణ పబ్లిక్ స్కూల్ ను ప్రభుత్వ విప్ లు ఆది శ్రీనివాస్, చింతకుంట విజయరమణ రావు, యెన్నం శ్రీనివాస్ రెడ్డి, వేముల వీరేశం, బీర్ల అయిలయ్య, రామచందర్ నాయక్ , అద్దంకి దయాకర్, బల్మూరి వెంకట్ సందర్శించారు.

శుక్రవారం ఉదయం ఆరుట్ల గ్రామానికి చేరుకున్న వీరికి స్వాగతం పలికిన ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా పాఠశాల నిర్మాణం, సౌకర్యాలు, పనితీరు గురించి రాష్ట్ర విద్యా కమిషన్ ఛైర్మన్ ఆకునూరి మురళి వారికి వివరించారు. ఇంటిగ్రేటెడ్ విద్యా వ్యవస్థ, అధునాతన తరగతి గదులు, ఉచిత బస్సు సౌకర్యం, ప్రయోగశాలలు, గ్రంథాలయం, క్రీడామైదానం, జిమ్, భోజన సౌకర్యాలు, ఇతర మౌలిక వసతులను ఆకునూరి మురళి, ఎమ్మెల్యే మల్ రెడ్డి వివరించారు. కార్పొరేట్ విద్యాసంస్థల్ని తలదన్నేలా ప్రభుత్వం నిర్మిస్తున్న పాఠశాలను చూసి ప్రభుత్వ విప్ లు హర్షం వ్యక్తం చేశారు. ఇదే తీరుగా రాష్ట్రంలో 100 చోట్ల తెలంగాణ పబ్లిక్ స్కూళ్ల నిర్మాణానికి ప్రభుత్వం కార్యాచరణ సిద్ధం చేసినట్లు చెప్పారు. ఇందుకోసం ఆరుట్ల పాఠశాలను నమూనాగా తీసుకోనున్నట్లు తెలిపారు.

భావిభారతం అభివృద్ధిపథంలో సాగాలంటే విద్య అతిముఖ్యమని... అందుకోసమే విద్యావ్యవస్థను బాగుచేసి, దేశభవిష్యత్తుకు ప్రభుత్వం బంగారుబాటలు వేస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ ఛైర్మన్ కంబాలపల్లి గురునాథ్ రెడ్డి, రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి ,భూపతిగల్ల మహిపాల్, స్థానిక సర్పంచ్ మానుపాటి శోభాకుమార్, హెచ్ఎం గిరిధర్ గౌడ్ ,మంచాల సహకార సంఘం ఛైర్మన్ వెదిరే హనుమంత్ రెడ్డి, పాండు, రంగారెడ్డి నాయకులు సాతిరి ఎల్లేష్ ,మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుడిమల్ల చంద్రయ్య ,మాసయ్య గౌడ్ ,మార సురేష్, కావలి శ్రీనివాస్ ,బైరీక రమాకాంత్ రెడ్డి, చీమల జంగయ్య, అన్నిశాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు




## సెన్సస్ 2027లో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలి : అధికారులు

❖ *సెల్ఫ్ ఎన్యుమరేషన్‌పై అవగాహన రన్.*

**దశ, పెద్ద అంబర్పేట :** ఎల్.బి. నగర్ పరిధిలో సెన్సస్-2027లో భాగంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'సెల్ఫ్ ఎన్యుమరేషన్' (స్వీయ గణన) విధానంపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు శుక్రవారం పెద్ద అంబర్పేట్ పరిధిలో 2 కిలోమీటర్ల అవగాహన రన్/వాక్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సుదర్శన్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ నిత్యానంద్ పాల్గొని జెండా ఊపి రన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, ప్రజలు తమ కుటుంబ వివరాలను ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా స్వయంగా నమోదు చేసుకునే విధంగా ప్రభుత్వం ప్రత్యేక సౌకర్యం కల్పించిందని తెలిపారు. డిజిటల్ విధానంలో ఖచ్చితమైన గణాంకాల సేకరణ సాధ్యమవుతుందని, ప్రతి పౌరుడు బాధ్యతగా సెల్ఫ్ ఎన్యుమరేషన్ పూర్తి చేయాలని కోరారు. మే 10, 2026 సెల్ఫ్ ఎన్యుమరేషన్ పూర్తి చేయడానికి చివరి తేదీ అని అధికారులు గుర్తుచేస్తూ, ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది, యువత మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

## మే 10న తెలంగాణకి వస్తున్న మోడీ రాక ను అడ్డుకుంటాం

❖ *టి.సత్య ప్రసాద్, ఏ ఐ వై ఎఫ్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి*

**దశ ఓయూ:** మేడ్చల్ జిల్లా సమితి (ఏఐవైఎఫ్) అఖిలభారత యువజన సమైక్య విలేకరుల సమావేశం ఈసీఐఎల్ లోని నీలం రాజశేఖర్ రెడ్డి భవన్లో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా టీ. సత్యప్రసాద్ ఏఐవైఎఫ్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చెయ్యడానిని వ్యతిరేకిస్తున్నాం, నరేందర్ మోడీ 2కోట్ల ఉద్యోగ అవకాశాలు ఇస్తానని కనీసం 2000 ఉద్యోగాలు కూడా ఇవ్వలేని పరిస్థితి ఇటు తెలంగాణ రాష్ట్రం తో పాటు దేశవ్యాప్తంగా నిరుద్యోగ సమస్య పెరగడంతో నిరుద్యోగులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ప్రధాని నరేంద్ర మోడీ మే 10న తెలంగాణకు వస్తున్న సందర్భంగా విభజన హామీలు, తెలంగాణకు రావలసిన నిధులు కేటాయించకపోవడం వంటి విషయాల పై నిరుద్యోగులు మరియు ప్రజలు రోడ్లమీద కొచ్చి తమ నిరసన తెలియజేయాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు సల్మాన్ బిగ్, జిల్లా ఉపాధ్యక్షుడు గిరిబాబు, ఏవైఎఫ్ నేతలు సురేష్, అర్జున్, అమర్ తదితరులు పాల్గొన్నారు.

## 'సిటిజన్' ఫ్లాగ్‌షిప్ స్టోర్ను ప్రారంభించిన ఇండియన్ బ్యాడ్మింటన్ ఛాంపియన్ శ్రీకాంత్




**దశ, హైదరాబాద్ :** సిటిజన్ వాచెస్ ఇండియా సంస్థ హైదరాబాద్‌లోని కూకట్‌పల్లి, లేక్‌షోర్ మాల్‌లో ఎల్37 వద్ద తమ ప్రత్యేక ఫ్లాగ్‌షిప్ స్టోర్ ను ప్రముఖ భారతీయ బ్యాడ్మింటన్ ఛాంపియన్ కిడాంబి శ్రీకాంత్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సిటిజన్ వాచెస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ కావాటో ర్యోటా, అలాగే వ్యాపార భాగస్వామి కమల్ వాచ్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ వేణుగోపాల్ టోట్లా పాల్గొన్నారు. వారితో పాటు రవి కుమార్ టోట్లా, రాజేంద్ర టోట్లా, మాధవ్ టోట్లా కమల్ వాచ్ నుంచి, సందీప్ హెగ్డే, లక్ష్మీకాంతన్ సిటిజన్ నుంచి, సామాజిక వేత్తలు సుధ జైన్, అనిఖ ఖరా, కవిత జైన్, మోడల్‌లు భవ్య చంద్రిక, సోనియా నాయుడు, ప్రాచీ ఠక్కర్, బిందు నూతక్కి హాజరయ్యారు. సిటిజన్ సంస్థ అభివృద్ధి చేసిన విప్లవాత్మక ఈకోడ్రైవ్ టెక్నాలజీకి 50 సంవత్సరాలు పూర్తైన సందర్భంగా ఈ ప్రారంభోత్సవం ప్రత్యేక ప్రాధాన్యతను సంతరించుకుంది. అదనంగా, ప్రముఖ లెగసీ వాచ్ బ్రాండ్ "బులోవా"ను కూడా ఈ స్టోర్‌లో పరిచయం చేయడం ద్వారా భారత మార్కెట్లో సిటిజన్ ప్రీమియం రిటైల్ ఉనికిని మరింత బలోపేతం చేసింది. కమల్ వాచ్ కంపెనీ భాగస్వామ్యంతో అభివృద్ధి చేసిన ఈ కొత్త ఫ్లాగ్‌షిప్ స్టోర్, వినియోగదారులకు అత్యుత్తమ, ప్రత్యేకమైన షాపింగ్ అనుభూతిని అందించేందుకు రూపుదిద్దుకుంది. ఇక్కడ సిటిజన్ యొక్క ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన ఇన్నోవేషన్, ఖచ్చితత్వం, నైపుణ్యాన్ని ప్రతిబింబించే విస్తృత కలెక్షన్లు అందుబాటులో ఉన్నాయి.

## విశ్వవిద్యాలయాల వికలాంగుల ఫోరం కమిటీ ఏర్పాటు..



**దశ ఓయూ:** ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ప్రాంగణంలో విశ్వవిద్యాలయాల వికలాంగుల ఫోరం ఆధ్వర్యంలో కమిటీ ఏర్పాటు చేసి నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చెరుకు నాగభూషణం కొల్లి నాగేశ్వరరావు పాల్గొని నియామక పత్రాలు అందజేశారు రాష్ట్రవ్యాప్తంగా విశ్వవిద్యాలయాల్లో విద్యా ఉద్యోగం ఉపాధి అంశాల పైన కార్యచరణ తీసుకొని కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది కమిటీ అధ్యక్షుడిగా డాక్టర్ ఎన్ అశోక్ ప్రధాన కార్యదర్శి పల్స ఆంజనేయులు గౌడ్ ఉ పాధ్యక్షులు మారవేణి చంద్రశేఖర్ యాదవ్ బండి శ్రీనివాస్ శశికళ కుర్షిత్ కోశాధికారి బుచ్చి రాములు సాంస్కృతిక కార్యదర్శి ఉపేందర్ కుంట వెంకట్ సహాయ కార్యదర్శులు నాగేశ్వర్ రేణుక ఇంద్ర కవిత వేణుగోపాల్ రెడ్డి సభ్యులు రామకృష్ణ సత్యనారాయణ శ్రీశైలం అరవింద్ సైదులు వంశరాజ్ రామచందర్ వేణు చింతలూరి ధనమ్మ మల్లేష్ శ్రీను పద్మ అరుణ మాధవి ఇందిర సమీరా భాస్కర్ కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది ఈ సందర్భంగా అధ్యక్షుడు ఎన్ అశోక్ మాట్లాడుతూ దివ్యాంగులు రాష్ట్రవ్యాప్తంగా విశ్వవిద్యాలయంలో ఎదుర్కొంటున్న సమస్యలు అదేవిధంగా విద్యా ఉద్యోగం ఉపాధి అంశాలు వికలాంగులకు అన్ని అవకాశాలు అందించాలని కాంగ్రెస్ పార్టీ దివ్యాంగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని వికలాంగులకు విశ్వవిద్యాలయాల్లో అన్ని అవకాశాలు ఇవ్వాలని తెలియజేశారు ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ మేనిఫెస్టో అమలు సాధన సమితి సభ్యులు దివ్యాంగ విద్యార్థులు దివ్యాంగులు దివ్యాంగ సంఘాల నాయకులు పాల్గొన్నారు

## ఉస్మానియా యూనివర్సిటీలో "తెలంగాణ రీసర్చ్ స్కాలర్స్ అసోసియేషన్" ఆధ్వర్యంలో మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలు



**దశ ఓయూ :** ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ప్రాంగణంలో తెలంగాణ రీసర్చ్ స్కాలర్స్ అసోసియేషన్ (TGRSA) అధ్యక్షుడు పొన్నం ముత్యం గౌడ్ ఆధ్వర్యంలో మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ఆవరణలో మొక్కలు నాటి, కేక్ కట్ చేసి, "మాతృ అభయ అర్ఫన్ హోమ్" పిల్లలకు నోట్ బుక్స్, పెన్నులు మరియు ఫ్రూట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పొన్నం ముత్యం గౌడ్ మాట్లాడుతూ..పొన్నం ప్రభాకర్ విద్యార్థి దశ నుండి ఎంతో క్రమశిక్షణ కలిగి ఎన్ఎస్ యుఐ కార్యకర్త స్థాయి నుండి పార్లమెంటు సభ్యుడుగా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కొరకు వీరోచితమైన పోరాటం చేసి క్రియాశీలకమైన పాత్ర పోషించాడు, అదేవిధంగా నేడు మంత్రిగా బడుగు బలహీన వర్గాల ప్రజల అభివృద్ధి కొరకు నిరంతరం పాటుపడుతు ప్రజల మన్ననలు పొందుతున్నటువంటి మంత్రిగారికి ఉస్మానియా యూనివర్సిటీ పక్షాన జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. నిత్యం ప్రజాసేవలో నిమగ్నమవుతూ రాష్ట్రాభివృద్ధికి పాటుపడటంలో భగవంతుడు వారికి సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఉస్మానియా యూనివర్సిటీ సీనియర్ నాయకులు డాక్టర్ జనగామ సంతోష్, డాక్టర్ కంకల ఎలేందర్, డాక్టర్ పెంచల సతీష్, మట్ట కృష్ణ, డాక్టర్ దొగ్గల కరుణాకర్, వంశి, సతీష్, అశోక్, మరియు మాతృ అభయ ఫౌండేషన్ వ్యవస్థాపకులు రమేష్, మాతృ అభయ ఫౌండేషన్ చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

జ్వాల **దశ**
నిజం.. నిర్భయంగా..
శనివారం 09-05-2026

# ఖమ్మం-భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

ఖమ్మం వైరా | సత్తుపల్లి | పాలేరు | మధిర
భద్రాద్రి కొత్తగూడెం కొత్తగూడెం | ఇల్లందు | పినపాక | భద్రాచలం | అశ్వరావుపేట

WWW.DASHANEWS.COM



# తలసేమియా చిన్నారులకు 'ఎర్రని' భరోసా





**'లైట్ అప్ రెడ్'కు విశేష స్పందన**

**ఎరుపు రంగు విద్యుత్ కాంతుల్లో వెలిగిపోయిన ఖమ్మం**

**చిన్నారుల కోసం రక్తదానం చేసిన తుమ్మల యుగంధర్, డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్**



**దశ, ఖమ్మం ప్రతినిధి -:** తలసేమియా వ్యాధితో పోరాడుతున్న చిన్నారులకు మేమంతా ఉన్నామంటూ ఖమ్మం నగరం గొంతు కలిపింది. టీఎస్ సీఎస్ ఖమ్మం జిల్లా కోఆర్డినేటర్, ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్ ఇచ్చిన పిలుపుతో ఖమ్మంనగరం ఎరుపు రంగు విద్యుత్ కాంతులతో వెలిగిపోయింది. 'లైట్ అప్ రెడ్' కార్యక్రమంలో భాగంగా శుక్ర, శనివారాల్లో రాత్రి వేళల్లో తలసేమియా చిన్నారులకు భరోసాగా నిలిచేందుకు పలు భవనాలు ఎరుపు వెలుగులు విరజిమ్మాయి. ఎరుపు రంగు విద్యుత్ కాంతుల్లో భవనాలు ఖమ్మంలోని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు క్యాంపు కార్యాలయం, డాక్టర్ కూరపాటి చిల్రన్ అండ్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, టీఎస్ సీఎస్ బిల్డింగ్, ప్రభుత్వ మెడికల్ కళాశాల, ఖమ్మం జిల్లా ప్రభుత్వ ప్రధాన వైద్యశాల భవనాలు ఎరుపు రంగు విద్యుత్కాంతులతో తలసేమియా చిన్నారులకు మేము సైతం భరోసాగా నిలుస్తాం అంటూ వెలుగులు విరజిమ్మాయి.

**ఆత్మీయంగా వేడుకలు..**

ప్రపంచ తలసేమియా దినోత్సవ వేడుకలను తలసేమియా సొసైటీలో డాక్టర్ ప్రదీప్ కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు తుమ్మల యుగంధర్ చిన్నారుల మధ్య కేక్ కట్ చేసి చిన్నారులకు మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా చిన్నారులు నిర్వహించిన ఆటపాట, సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకోగా, 'ఖమ్మం టెడ్డి టీం' చిన్నారులతో కలిసి ఆడిపాడి వారిని అలరించారు.

**రక్తదానంతో స్ఫూర్తి**

ప్రపంచ తలసేమియా వేడుకల్లో భాగంగా నిర్వహించిన రక్తదాన శిబిరంలో తుమ్మల యుగంధర్, డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్ స్వయంగా రక్తదానం చేసి స్ఫూర్తిగా నిలిచారు. వీరితో పాటు 'యువం ఫౌండేషన్' సభ్యులు సుమారు 50 మంది యువకులు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా తుమ్మల యుగంధర్ మాట్లాడుతూ గత 13 ఏళ్లుగా డాక్టర్ ప్రదీప్ కుమార్ తలసేమియా చిన్నారుల కోసం చేస్తున్న సేవలు ఆదర్శప్రాయమని అన్నారు. చిన్నారులకు ఉచిత వైద్యం అందించడంతో పాటు, రక్తదాన శిబిరాలు నిర్వహించి ప్రతి నెలా రక్తాన్ని అందిస్తూ వారికి ఆత్మబంధువుగా నిలిచారని కొనియాడారు.



ఇదే స్ఫూర్తితో నేను కూడా ప్రతి ఏడాది రక్తదానం చేస్తానని ప్రకటించారు. ఖమ్మం నుండే మొదటి అడుగు వేసేలా ప్రభుత్వం హెచ్‌బీ ఏ2 పరీక్షలు నిర్వహించే విధంగా కృషి చేస్తానన్నారు. అతిథులు ఖమ్మం ఐఎంఏ ప్రెసిడెంట్ డాక్టర్ రెహనా బేగం, సెక్రటరీ డాక్టర్ కోటేశ్వరరావు, ట్రెజరర్ డాక్టర్ కూరపాటి ప్రీతి మాట్లాడుతూ తలసేమియా బాధితులను ఆదుకోవడానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని కోరారు. డాక్టర్ ప్రదీప్ కుమార్ చేస్తున్న విశిష్ట సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో టీఎస్ సీఎస్ సిబ్బంది, మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ సనాఉల్లా,డాక్టర్ సిద్ధార్థ్, వాలంటీర్లు నరేష్, అభిషేక్, మల్లేష్, నజీర్, మోతిలాల్, సిరాజ్, సుచరిత,లక్ష్మి, సుగుణ, నిర్మల, తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు ఉచితంగా బీపీ, షుగర్ పరీక్షలు




**దశ, పినపాక:** పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో గొల్లగూడెం గ్రామంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో గ్రామ ప్రజలకు ఉచితంగా బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించి వైద్య సలహాలు అందించారు. ఆరోగ్య సమస్యలు ఉన్న వారికి అవసరమైన మందులు పంపిణీ చేసి, సమయానికి పరీక్షలు చేయించుకోవాలని వైద్య సిబ్బంది సూచించారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఇలాంటి ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## విద్యుత్‌షాక్‌తో గేదె మృతి



**దశ, పినపాక :** పినపాక మండలం పాతరెడ్డిపాలెం గ్రామంలో విద్యుత్ షాక్‌తో గేదె మృతి చెందింది. గ్రామానికి చెందిన ముక్కు రవీందర్ రెడ్డికి చెందిన గేదె ప్రమాదవశాత్తు విద్యుత్ తీగలకు తగిలి అక్కడికక్కడే మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. మృతి చెందిన గేదె విలువ సుమారు రూ.1 లక్ష వరకు ఉంటుందని బాధిత రైతు ఆవేదన వ్యక్తం చేశారు. విషయం తెలిసిన వెంటనే స్థానిక రైతులు, గ్రామస్తులు సంబంధిత అధికారులకు సమాచారం అందించారు. విద్యుత్ శాఖ అధికారులు స్పందించి ప్రమాదానికి గల కారణాలను గుర్తించి బాధిత రైతుకు నష్టపరిహారం అందించాలని గ్రామస్తులు కోరుతున్నారు.



## సోము వారి వివాహ వేడుకకు హాజరైన మాజీ జెడ్పీటిసి దంపతులు

**దశ, పాల్వంచ:** పాల్వంచ మండలం జగన్నాథపురం పెద్దమ్మ తల్లి సన్నిధిలో శ్రీ సాయి గణేష్ ఫంక్షన్ హాల్ నందు సంజీవరెడ్డిపాలెం గ్రామ వాస్తవ్యులు సోము లక్ష్మి రెడ్డి నాగమల్లీశ్వరి దంపతుల కుమారుడు నీరజ్ రెడ్డి వెంకటసాయి ప్రత్యూషల వివాహ మహోత్సవ వేడుకకు బూర్గంపాడు మాజీ ZPTC కామిరెడ్డి శ్రీలత, రామ కొండారెడ్డి దంపతులు శుక్రవారం హాజరై నవ వధూవరులకు అక్షింతలు వేసి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీపురం ఉప సర్పంచ్ యారం పున్నారెడ్డి, గ్రామ పెద్దలు, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## యడారి వెంకటేశ్వర్లు పార్ధివ దేహానికి నివాళులు అర్పించిన BRS నాయకులు

**దశ, మణుగూరు:** మణుగూరు పరిధిలోని మామిడితోట గ్రామానికి చెందిన యడారీ వెంకటేశ్వర్లు అనారోగ్యంతో మరణించగా శుక్రవారం BRS పార్టీ మణుగూరు మండల అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, టౌన్ అధ్యక్షులు కుంట లక్ష్మణ్ మరియు BRS పార్టీ నాయకులు మృతుడి స్వగ్రామానికి వెళ్లి పూలమాల వేసి నివాళులు అర్పించ ప్రగాఢ సానుభూతి వ్యక్తపరిచారు. కుటుంబ సభ్యులకు పార్టీ అన్నివిధాలుగా అండగా ఉంటుందని BRS పార్టీ నాయకులు మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో జక్కం రంజిత్, బండారిగూడెం యూత్ అధ్యక్షులు ఆవుల శ్రీనివాస్, అయ్యప్ప, దర్శినల శ్రీను తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.




## BRS నాయకుడికి మాజీ MLA పరామర్శ



**దశ, దమ్మపేట:** అశ్వారావుపేట నియోజకవర్గం, దమ్మపేట మండలం, ఆర్లపెంటలో BRS నాయకులు తోలెం మల్లేష్ కిడ్నీ సంబంధిత సమస్యతో బాధ పడుతూ ఖమ్మంలో వైద్యం చేయించుకొని నిన్న ఇంటికి వచ్చారు. విషయం తెలుసుకొని శుక్రవారం అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ MLA, BRS పార్టీ ఇంచార్జ్ మెచ్చా నాగేశ్వరరావు వారి నివాసానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకోని పరామర్శించి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రెడ్డిమల్ల నాగయ్య, సోడెం గంగరాజు తదితరులు ఉన్నారు.

## సాయిబాబా గుడిలో అన్నదానానికి భారీ విరాళం



**దశ, మణుగూరు:** మణుగూరు పట్టణం నందు గల శ్రీ సాయిబాబా వారి ఆలయంలో బాబా వారికి మధ్యాహ్న నైవేద్యం పెట్టడం గోసం పగిడేరు గ్రామమునకు చెందిన గువ్వా రాంబాబు, వెంకటరమణ దంపతులు మరియు వారి కుమారులు గురువారం సాయిబాబా రూ.1,37,500 విలువ గల 520 గ్రాముల వెండి పళ్లెమును సాయిబాబా వారికి బహుకరించడం జరిగింది. వారికి వారి కుటుంబానికి శ్రీ సాయిబాబా వారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటున్నాము. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు దోసపాటి నాగేశ్వర రావు, చెక్క బాలకేశవరావు, ఆలయ అర్చకులు V.s పవన్ కుమార్ శర్మ, ఆలయ గుమస్తా బండారు వెంకన్న పాల్గొన్నారు.